RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 ఆదివారం15 సెప్టెంబర్2024

Digital Edition

## రేవంత్ రెడ్డిని తిడితే ఊరుకోం..

**మన సాక్షి గొంతుక డెస్క్**



కాంగ్రెస్ కార్యకర్తల్ని ఎందుకు రెచ్చగొడుతున్నారు? రేవంత్రెడ్డిని తిడితే మా కార్యకర్తలు వాళ్ల నాలుకలు కోస్తారంటూ ఆ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఆయన గాంధీభవన్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ను చెడ్డగొట్టాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారంటూ మండిపడ్డారు."రేవంత్ను ఎవరైనా పనికిమాలిన వాడు అంటే సహించేది లేదు.సీఎంపై కేసీఆర్, కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుకకోస్తాం.బీఆర్ఎస్ నేతలు.. హైదరాబాద్ ప్రజల మూడ్ను ఖరాబ్ చేశారు.గాంధీ, కౌశిక్ రెడ్డి వ్యవహారం బీఆర్ఎస్ పార్టీ అంతర్గతవ్యవహారం. వినాయక నిమజ్జనంకోసంకష్టపడుతుంటే..బీఆర్ఎస్ అనవసర పంచాయతీలు చేస్తున్నారు. వినాయకనిమజ్జనం కార్యక్రమాన్ని డిస్టబ్ చేయాలని బీఆర్ఎస్ప్రయత్నిస్తోంది" అంటూ జగ్గారెడ్డి ధ్వజమెత్తారు"పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కండువాలు కప్పే సాంప్రదాయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో లేదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కొత్త సాంప్రదాయాని కేసీఆర్ తెరలేపాడు. 2014-18 వరకు కాంగ్రెస్ ఎంపీలు 4, ఎమ్మెల్యేలు 25, ఎమ్మెల్సీ 18 మందిని బీఆర్ఎస్ చేర్చుకున్నప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడలేదు?. పార్టీ మారిన వారికి మంత్రి పదవి ఇచ్చింది కేసీఆర్ కాదా.. పార్టీ ఫిరాయింపులకు ఆధ్యుడు కేసీఆర్ కాదా.. శాసన పక్షాన్ని విలీనం చేసుకునే కుట్రకు కేసీఆర్ కారణం. కేటీఆర్ చరిత్ర తెలుసుకో.. కేసీఆర్ సీఎం అయిన రోజే రాజకీయాలలో విలువలు నశించాయి.

## ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఒక మాటనా

**ప్రజా గొంతుక డెస్క్**



అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడోచెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.శనివారం కౌశిరెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్ ఆయనను పరామర్శించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. పోలీస్ ఎస్కార్ట్తో వచ్చి కౌశిరెడ్డి ఇంటిపై గాంధీ దాడి చేశారని మండిపడ్డారు.హైదరాబాద్లో శాంతి భద్రతలను రేవంత్ కాపాడలేకపోయారన్నారు. హైదరాబాద్లో కాంగ్రెస్కు ఒక్క సీటు కూడా రాలేదని, ఇక్కడి ప్రజలను రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఇందుకే హైడ్రా తీసుకు వచ్చారన్నారు. నగరంలో ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారన్నారు. తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్ ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని చెప్పారు.'మా పార్టీ ఎమ్మెల్యేల చుట్టూ తిరిగి రేవంత్రెడ్డి కండువా కప్పారు. రేవంత్రెడ్డి ఆయన తొత్తులు దారుణంగా ప్రవర్తిస్తున్నారు. 10 మంది ఎమ్మెల్యేలకు రేవంత్ స్వయంగా కండువా కప్పారు. కోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు గడగడ వణికి పోతున్నారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఉరి తీయాలని గతంలో రేవంత్ అన్నారు.మరి ఇప్పుడెందుకు మా పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక మాటనా. పోలీసు ఎస్కార్ట్ ఇచ్చి మరీ కౌశిరెడ్డి ఇంటిపై దాడి చేయించిన చరిత్ర రేవంత్రెడ్డిది. దాడికి సహకరించిన పోలీస చర్య తీసుకోవాలి అన్నారు

## నాలుగు నెలలైనా ఒక్కటీ అమలు కాలే..

**మన సాక్షి గొంతుక డెస్క్**



వైఎస్సార్ సీపీ హయాంలో ప్రజలకుప్రతి ఒక్కటీ డోర్ డెలివరీ చేస్తే ఇప్పుడు ఏది కావాలన్నా టీడీపీ నాయకులను, జన్మభూమి కమిటీలను వేడుకోవాల్సిన దుస్థితి నెలకొందని మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి గుర్తు చేశారు. 'ఎన్నికల ముందు ఈ పెద్ద మనిషి చంద్రబాబు పిల్లలు కనిపిస్తే చాలు.. నీకు రూ.15 వేలు.. నీకు రూ.15 వేలు ఇస్తామన్నాడు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఏటా రూ.18 వేలు ఇస్తామని వారినీ మోసగించారు. 50 ఏళ్లు దాటిన అమ్మలు కనిపిస్తే చాలు.. జగన్ మీకు రూ.18,000 మాత్రమే ఇస్తాడు! చంద్రన్న రూ.48 వేలు ఇస్తాడంటూ వారినీ మోసం చేశాడు.మరి ఎక్కడైనా రూపాయి ఇచ్చాడా? ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3,000 వంతున ఏటా రూ.36 వేలు నిరుద్యోగ భృతి కింద ఇస్తానన్నాడు. ఈ ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగు నెలలైనా ఒక్కటీ అమలు కాలేదు. అమ్మఒడి లేదు.. సున్నా వడ్డీ పోయింది.. చేయూత లేదు! ఇంత అన్యాయంగా అందరినీ మోసం చేస్తూ బడి పిల్లల గోరుముద్దను సైతం నిర్వీర్యం చేశాడు. ఆరోగ్యశ్రీ బిల్లులు రూ.2,000 కోట్లు పెండింగ్లో ఉన్నాయి. ఆరోగ్య ఆసరా అసలే లేదు. 108, 104 సిబ్బందికి జీతాలు లేవు. మూడు త్రైమాసికాలు గడిచిపోయినా పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ అందలేదు. వసతి దీవెన లేదు' అని విమర్శించారు.అధికార పార్టీ నాయకుల ఇళ్లల్లోనే సచివాలయ సిబ్బంది పింఛన్లు పంచుతున్నారని, ఎవరైనా అలా వెళ్లి తీసుకోకుంటే కట్ చేస్తున్నారన్నారు. కూటమి సర్కారు పాలనలో ఎవరైనా బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే తిరిగి వారిపైనే రివర్స్ కేసులు పెడుతున్నారని, పాలన అస్తవ్యస్థంగా మారిందని ధ్వజమెత్తారు. 'ఇలాంటి దారుణ పాలన పోవాలి. ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయి. వారు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. చంద్రబాబు మోసాలకు కోపం వస్తోంది. ఆ భయంతోనే రెడ్బుక్ పాలనకు తెర తీశారు.

## హైడ్రా చట్టబద్ధమైనదే

**మన సాక్షి గొంతుక డెస్క్**



జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "హైడ్రా చట్టబద్ధతపై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది. విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్క్ఫోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుంది" అని రంగనాథ్ తెలిపారు.

## కాదంబరి జత్వానీపై వేధింపుల కేసు మరో మలుపు


**మన సాక్షి గొంతుక డెస్క్**



ముంబై నటి కాదంబరి జత్వానీపై వేధింపుల కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి.. ఆమెను వేధించిన పోలీసులపై చర్యలు మొదలయ్యాయి. ఆ సమయంలో విజయవాడలో పనిచేసిన ఏసీపీ హనుమంతరావు, అప్పటి ఇబ్రహీంపట్నం సీఐ ఎం సత్యనారాయణలపై వేటుపడింది.. పోలీసు ఉన్నతాధికారులు ఇద్దర్ని సస్పెండ్ చేస్తూ నేడు డీజీపీ ఆదేశాలు జారీ చేశారు.ఏసీపీ హనుమంతరావును బదిలీల్లో భాగంగా కాకినాడ డీఎస్పీగా పంపగా ముంబై నటిని పోలీసులు కస్టడీకి వచ్చిన సమయంలో మళ్లీ విజయవాడ ప్రత్యేకంగా వచ్చారు. ముంబై నటి ఇంటరాగేషన్లో ఏసీపీ హనుమంతరావు కీలక పాత్ర వహించారు.. అలాగే సీఐ సత్యనారాయణ దర్యాప్తు అధికారిగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించిన అంశాలను పరిశీలించకుండానే ఉన్నతాధికారుల ఆదేశంతో కేసు నమోదు చేసి అరెస్టు చేశారనే అభియోగాలు వచ్చాయి.

## మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు

**మన సాక్షి గొంతుక డెస్క్**




రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీరేని రుణాలను అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలియజేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి సభలో మాట్లాడుతూ... ప్రతి ఏడాది మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు అందిస్తామన్నారు. మహిళలను మహారాణులుగా చేసేందుకు మహిళా సంఘాలచే సోలార్ పవర్ ప్లాంట్ లు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అందులో ఉత్పత్తి అయిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి అదనపు ఆదాయం చేకూరుస్తుందన్నారు.ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం ప్రతినెలా ఆర్టీసీకి 400 కోట్ల రూపాయలు చెల్లిస్తుందన్నారు. 200 యూనిట్ల కరెంటుకు జీరో బిల్లు అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతిపాక రిజర్వాయర్ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తామన్నారు. రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కు పదివేల కోట్ల రూపాయలను త్వరలోనే మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.

## మార్పుపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

**మన సాక్షి గొంతుక డెస్క్**



అండమాన్ నికోబార్ దీవుల పేరు మార్పు అంశంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఇన్నాళ్లకు ఇంగ్లిష్ పేరు నుంచి విముక్తి కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. పోర్ట్ బ్లెయిర్ పేరును "శ్రీ విజయపురం" గా కేంద్రప్రభుత్వం మార్చిన సంగతి తెలిసిందే.కేంద్రపాలిత ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును "శ్రీ విజయపురం" గా కేంద్రప్రభుత్వం మార్పు చేసింది. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్రప్రభుత్వం మార్చడం సంతోమని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్లో పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు.

# గణనాథుడికి ఘనమైన పూజలు

## అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సందీప్

మన సాక్షి గొంతుక్ / బచ్చన్నపేట మండలం



గణనాధుడి కృప బచ్చన్నపేట మండలం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆ గణనాథుడిని వేడుకుంటున్నామని సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జిల్లా సందీప్ అన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ గుడి వద్ద విఘ్నేశ్వరుడికి జిల్లా రాజేశ్వర్ అనంతలక్ష్మి, జిల్లా సందీప్ రాజలక్ష్మి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు . అనంతరం గోపాల్ నగర్ గ్రామంలో అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాల్ నగర్ ముదిరాజ్ వినాయక కమిటీ సభ్యులు కండువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజకార్యక్రమాలను, నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అలాగే ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని,వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ బొజ్జగణపయ్యను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల కిష్టయ్య, పిట్టల రాములు, వద్ది ఎల్లయ్య, పేరాబోయిన పరశురాములు, గంగరబోయిన ఐలయ్య, బాలు, ఎద్దు రమేష్, నీల కర్ణాకర్, హరికృష్ణ, యాకం రెడ్డి, పేరబోయిన కరుణాకర్, గంగరబోయినరమేష్, తదితరులు పాల్గొన్నారు.





# గ్యాస్ సిలిండర్ 500 రూపాయల కార్డుల పంపిణీ

మన సాక్షి గొంతుక్ / బచ్చన్నపేట మండలం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ హామీల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్లో ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను బచ్చున్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడూరు మహాత్మ చారి ఆధ్వర్యంలో ఎంపీడీవో మల్లికార్జున్ చేతుల మీదుగా మహిళలకు అందించడం జరిగింది . ఈ సందర్భంగా మరియు గ్రామ సెక్రెటరీ నరసింహ చారి మరియు మాజీ ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, అల్వాల రాధా ఎల్లయ్య ,చెరుకూరి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, దాచేపల్లి రాజయ్య ,దేవరకొండ రమేష్, సూత్రం రమేష్ , ఈదులకంటి వెంకటరెడ్డి ,గుర్రపు బాలరాజు, కిష్టయ్య, డీలర్లు జిల్లా బుచ్చయ్య, కొత్తపల్లి రాజమౌళి ,పుణ్యావతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలను ఆదుకుంటా సహాయం అందిస్తా

కాంగ్రెస్ పార్టీ నాయకులు
పోతుల రాములు
మన సాక్షి గొంతుక
బచ్చన్నపేట మండలం



నిరుపేద కుటుంబాలను ఆదుకొని సహాయం అందిస్తా అనికాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ అన్నారు బచ్చున్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది పడిగం ఆగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయంగా శ్రీ పోతుల రాములు యాదవ్ 5000 రూపాయలు అందజేయడం జరిగింది వీరి వెంట కోక్కుల కొండ బాబు, బుడిగే రామచంద్రం, దొమ్మాట వెంకటేశం, నీల పాపయ్య ,మామిడి ఐలయ్య, నరసింగ బాలయ్య ,రేణిగుంట సత్యనారాయణ, శ్రీపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# నిరంతర పోరాట యోధుడు కామ్రేడ్ సీతారాం

## ఏచూరికి ప్రజా ఉద్యమాల ఘనమైన నివాళి

బూడిది గోపి సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు
మన సాక్షి గొంతుక జనగాం సెప్టెంబర్ 14.



భరతమాత ముద్దుబిడ్డ పీడిత తాడిత ప్రజల ఆశాజ్యోతి కమ్యూనిస్టు యోధుడు సిపిఎం ఆలిండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి నిరంతర పోరాట యోధుడని ఆయన సేవలు భారతదేశం మరువదని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి అన్నారు. ఈరోజు జనగామ పట్టణంలోని వెంకన్న కుంటలో సిపిఎం సీనియర్ నాయకులు పాము కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సీనియర్ సిపిఎం నాయకులు పాము కృష్ణమూర్తి కాంగ్రెస్ నాయకులు ఆకుల లక్ష్మయ్య జనగామ జాక్ నాయకులు మంగళంపల్లి రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈసందర్భంగా జరిగిన సంతాప సభలో బూడిద గోపి మాట్లాడుతూ ఉన్నతమైన కుటుంబంలో జన్మించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి చదువుకునే రోజులలో దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యల పైన నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్న ఇందిరా గాంధీ పరిపాలనకు వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించి ఉద్యమాలు చేపట్టాడని విద్యార్థి దశ అనంతరం ఈదేశంలో కార్మికుల కర్షకుల కష్టజీవుల మహిళా యువజన రైతు ఉద్యోగ రంగాలవారీగా అనేక ఉద్యమాలను నిర్మించాడని ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారికి అండగా నిలబడ్డారని తెలిపారు.ముఖ్యంగా ఈదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రభుత్వరంగ సంస్థలను కాపాడినప్పుడే ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు కావడానికి అవకాశం ఉంటుందని ఉపాధి ఉంటుందని ప్రభుత్వ రంగ పరిరక్షణకు పార్లమెంటు వేదికగా అలాగే పార్లమెంట్ యేతర పోరాటాలను నిర్మించాడని తెలిపారు. దేశంలో ఏకపార్టీ గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా1996 సంవత్సరంలో యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఆతరువాత 2004 సంవత్సరం యూపీఏ వన్ ప్రభుత్వాన్ని తీసుకురావడంలో కీలక భూమిక పోషించారని ఈ కాలంలో ఉపాధి హామీ పథకాన్ని అటవీ హక్కుల చట్టాన్ని సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు.అలాగే దేశంలో రిటైల్ రంగంలో విదేశీ పెట్టుబడులను అడ్డుకోవడంలో ఏనలేని కృషి చేశారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో రెండు పర్యాయాలు పార్లమెంటు ఎగువ రాజ్యసభలో విశేష కృషి చేసి ప్రజాపక్షం నిలిచారని ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరు గడిచారని ఈకాలంలో మతోన్మాద ఫాశిస్టు విధానాలను ఎండగట్టి దేశంలో లౌకిక విలువలను ప్రజాస్వామ్యాన్ని ఫెడరలిజాన్ని కాపాడడం కోసం మతోన్మాద పాలకుల విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష శక్తులను లౌకిక శక్తులను అభ్యుదయ భావవాదలను సమీకరించడంలో ముందు వరసలో ఉన్నారని వివరించారు. తను జీవించినంత కాలం ప్రజా ఉద్యమాలకే ప్రజల కోసమే సమయం కేటాయించాడని అలాగే తన మరణానంతరం తన భౌతిక కాయం మూడవిశ్వాసాలలో అగ్నికి కణనం కావద్దని మట్టిలో పూడ్చి పెట్టవద్దని తన భౌతిక పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఇవ్వాలని కోరుకున్న గొప్ప మానవతావాది సీతారాం ఏచూరఅని కార్మిక కర్షక ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకపోవడమే వారికి ఇచ్చే ఘనమైన నివ్వాలని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి మునీర్ సిలివేరు రాజయ్య కందుల రమ పాము అంజమ్మ వార్డు ప్రజలు అమర మంగామ్మ జయమ్మ వెలిశాల యాదగిరి ధర్మయ్య జేఏసీ నాయకులు తుంగ కౌశిక్ ఎస్ఎఫ్ఐ నాయకులు యాకన్నా తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోరెడ్డి మల్లారెడ్డి

మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 14







జనగామ జిల్లా లింగాల గణపురం మండలం పటేల్ గూడెం గ్రామంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న లింగాల గణపురం స్థానిక నేత %డ% కాంటెస్ట్ జెడ్పిటిసి పోరెడ్డి మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో లింగాల గణపురం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బూడిద సదానందం గౌడ్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ , సీనియర్ నాయకులు ఎనగందుల భాస్కర్ , యంగ్ స్టార్ అసోసియేషన్ సభ్యులు, విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రిపోర్టర్ జహంగీర్ ను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు యం డి.షానూర్ బాబా

మన సాక్షి గొంతుక ఆలేరు సెప్టెంబర్ 14




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టు మొహమ్మద్.జహంగీర్ సతీమణి అయిన యాస్మిన్ ఇటీవల గుండె పోటుతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న లితెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం జహంగీర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ జహంగీర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగాధరి శ్రవణ్ కుమార్ లు ఉన్నారు.

# వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

కార్పొరేటర్, బీఎంపీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్
మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో







గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బడంగ్పేట్ 28వ డివిజన్ లో పలు వినాయక మండపల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న .ఏరియా కాలనీలలోని గణేష్ మండపాలను శనివారం కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్. సందర్శించారు. ఈ సంధర్భంగా వినాయక ప్రతిమలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా కాలనీవాసులకు ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నారు, శ్రీకృష్ణ కాలనీ, జనప్రియ కాలనీ, శ్రీ నిలయ కాలనీ, సప్తగిరి కాలనీలా అసోసియేషన్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం,పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, కార్పొరేటర్ను శాలువాలతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీలా అధ్యక్షులు , అసోసియేషన్ సభ్యులు, కర్ణకోట నరేష్,అమడపురం కృష్ణ గౌడ్, సుబ్రహ్మణ్యం, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, అమడపురం రాజు గౌడ్, ఎన్.శ్రీనివాస్, పార్వతమ్మ, మాధవి, సతీష్, శేఖర్, గాంధీ, రవి కాంత్ రెడ్డి, మోహన్, రవీందర్ రెడ్డి, శర్మ, శివ, కిట్టు, కాటారం రాజు, సందీప్ రెడ్డి, రమణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన-

రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు ముదిరాజ్ మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో





శంషాబాద్ మున్సిపాలిటీ లోని సిఎస్ కె విల్లాస్ రాళ్లగూడ గణేష్ నిమర్జనం లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొన్నారు.అనంతరం,వినాయక మండపం వద్ద భక్తులకు హాజరై మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు వారిని ఘన స్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలుచేయటం ఆనందంగా ఉందన్నారు.ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,వద్దమ్నో నరేష్, కుక్కలాల కన్నా రాజు మేనేజర్ ప్రవీంకుమార్, శ్రీనివాస్ ఆచారి,వినయ్, పవన్కళ్యాణ్, మహేష్, హరీష్ సందీప్, నందు, బంటీ, సాయి కీర్తి,తదితరులు పాల్గొన్నారు.

# అందని ద్రాక్షగా ప్రభుత్వ దావఖాన.

సిపిఎం బృందం సందర్శన
మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.






బచ్చన్నపేట మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావకానలో అనేక సమస్యలతో ఉందని ప్రజలకు అందని ద్రాక్షగా వైద్యం ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ లు అన్నారు. శనివారం రోజున సిపిఎం మండల కమిటీ బృందం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి దవఖానలో చికిత్స పొందుతున్న పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకు మాత్రమే పదోన్నతి పొందిన ఆసుపత్రిగా కాగితాలలో ఉన్నది తప్ప కనీస సౌకర్యాలు అందక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన సిబ్బంది లేక డాక్టర్లు లేకపోవడం వలన సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. హాస్పిటల్లో ఉన్న సీసీ కెమెరాలు ఏ ఒక్కటి కూడా పనిలో లేవన్నారు. రాత్రి సమయంలో డ్యూటీ డాక్టర్ లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డాక్టర్లను నియమించి రాత్రి సమయంలో అత్యవసర వైద్య సేవలు అందించాలన్నారు. రోగులకు పరీక్షలు చేయడానికి సరిపడా పరికరాలు లేకపోవడం వలన ఏ ఒక్క టెస్టు ఇక్కడ జరగడం లేదు అన్నారు. బయోమెట్రిక్ సిస్టం వచ్చి నెలలు గడుస్తున్నా పనిచేయకపోవడం వలన వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్నారు. వెంటనే బయోమెట్రిక్ సిస్టమును ఉద్యోగులు, సిబ్బంది ఉపయోగించి సమయపాలన పాటించాలని వారు కోరారు. కనీసం ఉద్యోగుల వివరాలతో కూడిన పట్టికను ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే ప్రభుత్వ సంబంధిత అధికారులు బచ్చన్నపేట దావఖాన పై దృష్టి పెట్టి నిధులు కేటాయించి సరైన సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్యం బచ్చన్నపేట ప్రజలకు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్ భైరగొని బలరాం అన్నెబోయిన రాజు తాడెం రాములు. గంగరబోయిన సమ్మయ్య బోదాస్ సుధాకర్ గుండె రవి నరసింహస్వామి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

అన్నదాత కాటం విజయ కుమారస్వామి
మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 14



జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో శ్రీ శక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద దాత కాటం విజయ కుమారస్వామి అన్నదాన కార్యక్రమనికి హాజరై ప్రారంభించారు ముఖ్య అతిథులుగా గ్రామ అధ్యక్షులు రాజా రవీందర్ రెడ్డి హాజరైనారుఈ కార్యక్రమం శ్రీ శక్తి యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోలింగాల గణపురం ఎల్లమ్మ పోచమ్మ గుడి ఎస్సీ కాలనీలో అన్నదాన కార్యక్రమకి భక్తులు అతికేసంకెలు విచ్చేసి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు

## కిష్టంపేటలోని శ్రీ బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో

# ఘనంగా నవరాత్రోత్సవాలు వేడుకలు

మన సాక్షి గొంతుక, సెప్టెంబర్14. (చెన్నూర్)





చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలోని ఎస్బిఐ బ్యాంకు దగ్గర శ్రీ బాల గణేష్ మండలి ఆధ్వర్యంలోని వినాయక మంటపంలో ఘనంగా కుంకుమ పూజ, నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని అలంకరణ చేసి, కుంకుమార్చన చేశారు. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ధూపదీప నైవేద్యాలతో పూజలు నిర్వహించి. 101 దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ బాల గణేష్ మండలి కమిటీ నిర్వాహకులు, మహిళలు, భక్తులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా ప్రసాదం..

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తీగల శివకుమార్ ముదిరాజ్
మన సాక్షి గొంతుక /, శంషాబాద్



శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని హుడా కాలనీలో పలు గణేష్ మండపాల్లో, పూజ కార్యక్రమం లొ పాల్గొన్నారు.అ..తీగల శివకుమార్ ముదిరాజ్ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.నంతరం మాట్లాడుతూ.అన్నదానం, అనేది రెండు పదాలతో రూపొందించబడింది,'అన్నం' అంటే ఆహారం, 'దానం' అంటే ఇవ్వడం లేదా దానం చేయడం. అన్నదానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు.ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరం. బట్టలు, ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదు.అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు.అన్నం లేదా ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు.అన్నారు.

## అంగరంగవైభవంగా గణేశుడి ప్రత్యేక పూజలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండప గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.కాలనీ అంత ఏకమై భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.ఇందులో భాగంగా దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు.శివ లింగం,ఓం,స్వస్తిక్ ఆకారంలో పూలతో, ప్రమిదలతో అలకరించి కాలనీ వాసులు దీపాలు వెలిగించి దీపారాధన చేశారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో విశేష పూజ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# జనగామ గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద మహా అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:



పట్టణ కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీ కృష్ణబావి వద్ద అంగరంగ వైభవంగా జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి గణేష్ నవరాత్రులను గత 38 సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తునారు.ఇట్టి అన్నదాన కార్యక్రమం గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించగా,అన్నప్రసాదం కార్యక్రమానికి సహకరించిన దాతలు అన్నప్రసాదం ధూపార్తి బాలయ్య పద్మ వారి కుమార్తె మెట్టు సురేష్ వందన దువాన్స్.కార్యక్రమంలో గణేష్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు దుబాయ్ శ్రీనివాస్,గుజనేని త్రియంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్,ఆకుల నరేష్,గోగికర్ శివాజీ,కోయల్ కార్ శేషు, బొల్లం కార్తీక్,నార్ల సాయి, సిరివెల్లి అనిల్,బొల్లం నరేష్, కట్కూరి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంల సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ లో

## విజయవంతంగా 3రోజుల ఉజ్జీవ కూడికలు...

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:




మండలంలోని ఎల్లంల గ్రామం నందు 9వ వార్షికోత్సవ ఉపవాస ఉజ్జీవ పండుగలు స్థానిక సెంటినరి తెలుగు బాప్టిస్ట్ చర్చిలో స్థానిక సంఘ కాపరి రెవ కొటారీ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఉజ్జీవ పండుగలు నిర్వహించారు.ఈ ఉజ్జివ పండుగలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా పాస్టర్. రాజా హెబెల్ ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ యేసు క్రీస్తు యొక్క మార్గం మరియు ఆయన చేసిన సేవలను తెలియపరిచారు.అనంతరం మండల మరియు జిల్లా దైవ జనులను స్థానిక ఎల్లంల సంఘ పెద్దలు శాలువతో సన్మానించారు.ఈ నేపథ్యంలో స్థానిక సంఘ కాపరి సంజీవ్ కుమార్ ముగింపు ప్రార్ధనతో ఈ మూడు రోజుల్ల ఉజ్జివ కూడికను ముగించారు.ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాస్టర్ మోసెస్,ఫిలిప్, ప్రభాకర్,ఏలీయా,యేబెల్,శాంసన్, తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టంగా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేపట్టాలి

నిమజ్జన విధులలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి
సాఫీగా నిమజ్జనం పూర్తవ్వాలి
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ అధికారులను ఆదేశించారు.శనివారం నాడు లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నెల్లుట్ల చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ పర్యవేక్షించారు.వినాయక నిమజ్జన ఏర్పాట్లను పట్టిష్టంగా చేపట్టెందుకు విద్యుత్తు,నీటిపారుదల,రోడ్లు భవనాలు,మత్స్యశాఖ తదితర శాఖల అధికారులను ఆదేశించిన్నట్లు కలెక్టర్ తెలిపారు.నిమజ్జన ప్రాంగణం లో లైట్స్ ఏర్పాటు చేస్తున్నామని,అలాగే విగ్రహాలు తీసుకుని వచ్చే రహదారిలో కూడా లైట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.నిమజ్జన సమయంలో ఇతరులను ఆ ప్రదేశానికి రాకుండా కట్టుదిట్టంగా బ్యారికేడ్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు అధికారుల తోపాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.గణేష్ విగ్రహ నిమజ్జనానికి వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయించామని,క్రేన్ లను తెప్పిస్తున్నామని,వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ అధికారులకు సూచనలు ఇస్తూ.... అపశ్రుతులకు తావు లేకుండా వినాయక నిమజ్జనం సాఫీగా ముగియాలని తెలిపారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంట డిసిపి రాజమహేంద్ర నాయక్,జనగామ ఏసీపీ పార్థసారథి,తదితర పోలీస్ శాఖ,నీటిపారుదల రోడ్లు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జి.జె.సి లో ఘనంగా హిందీ దివాస్

హిందీ లెక్చరర్ ని సన్మానించిన అధ్యాపక బృందం
మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ జనగామ నందు కళాశాల ప్రిన్సిపల్ నాముని పావని కుమారి ఆధ్వర్యంలో హిందీ దివాస్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన జాతీయ భాష ( నేషనల్ ల్యాంగ్వేజ్ ) గా పేరుగాంచిన "హిందీ" భాషకు సెప్టెంబర్ 14న ఓ ప్రత్యేకత ఉంది.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14ను "హిందీ దివస్" (హిందీ దినోత్సవం)గా జరుపుకుంటారు.ఇందుకు గల కారణం 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది.అప్పటి నుండి ఈ తేదీను హిందీ దివస్‌గా జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు.అధికారిక భాష హిందీ దేవనాగరిక లిపి నుంచి రూపొందించబడింది.ఈ హిందీ భాష చాలావరకూ సంస్కృతం నుంచి గ్రహించబడినది.అయితే కాలక్రమంలో ఉత్తర భారతదేశంలోని ముస్లిం ప్రభావం వల్ల పర్షియన్,అరబిక్,టర్కిష్ పదాలు హిందీలో చేరి ఉర్దూ భాష ఆవిర్భవించింది అని ప్రిన్సిపాల్ విద్యార్థులకు తెలిపారు.కళాశాల హిందీ లెక్చరర్ వి.కవిత మేడంకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం మరియు విద్యార్థిని,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 16న సామూహిక గణేష్ నిమజ్జనం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



జిల్లా కేంద్రంలో ఈ నెల 16 వ తేది సోమవారము సామూహిక గణేష్ నిమజ్జనం నిర్వహించాలని జనగామ జిల్లా సామాజిక సమరసత కన్వీనర్ గుజ్జుల కుమారస్వామి పిలుపునిచ్చారు.స్థానిక నెల్లుట్ల చెరువులో జనగామ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లో ప్రభుత్వ అధికారులు చేస్తున్న నిమజ్జన ఏర్పాట్లను ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతు ఎంతో భక్తి భావంతో తొమ్మిది రోజులుగా వీధి వీధికి ఆ గణపతికి పూజలు నిర్వహించిన భక్తులు శాంతి యుత వాతవరణంలో ఈ సామూహిక గణేష్ నిమజ్జనం నిర్వహించాలని సాధ్యమైనంత తొందరగా గణపతి ఊరేగింపు మీ వీధిలో ప్రారంభించి ప్రభుత్వ అధికారులకు పోలీసు అధికారులకు సహకరించి ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా భక్తి పాటలతో బజనలతో కోలాట నృత్యాలతో స్వామికి వీడుకోలు పలుకాలని పేర్కొన్నారు.చెరువులో ఇటీవల కురిసిన వర్షాలతో నీరు అధికంగా ఉన్న కారణంగా మండపం నిర్వాహకులు చిన్న పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు.ప్రభుత్వ అధికారులు గణపతులను తీసుకువచ్చే వాహనాలు మట్టి రోడ్డులో దిగబడకుండా తగు చర్యలు తీసుకోని జనగామ చౌరస్తా నుండి చెరువు వరకు విద్యుతు దీపాలు ఉండే విదంగా చూడాలని విఘ్నప్తి చేసారు.నెల్లుట్ల చెరువును వివిధ మండపాల ఉత్సవ సమితి ప్రతినిధులు గునిగంటి రామకృష్ణ,బచ్చు బాలనారాయణ, ముక్క స్వామి,శివ,అరుణ్ కుమార్,హిందూ వాహిని అధ్యక్షులు రాకేష్ సందర్శించారు.

# అన్నదానంతో ఎంతో పుణ్య ఫలం లభిస్తుంది

ఏటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభువ ముదిరాజ్
శ్రీ గజానాన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో





అన్ని దానాల కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, ప్రజలకు అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తుందని ఏటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభువ ముదిరాజ్ అన్నారు.శంషాబాద్ మున్సిపాలిటీలోని, ఎయిర్ నవసత్త యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శనివారం రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభువ ముదిరాజ్ అజరై విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అ విఘ్నేశ్వరుని కృప ప్రజలందరిపై ఉండాలని కోరారు. గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కౌన్సిల్ సభ్యులు రాహుల్ నాయక్ మరియు బంజారా యూత్ కార్మిక విభాగం హరినాయక్ యూత్ సభ్యులు,బీ చెన్నయ్య వి. హరీష్,ఎన్. అజయ్,వి . శ్రీకాంత్,ఎన్ విజయ్,ఎండీ తాజ్, ఎన్ జగన్, ఎస్ విజయ్,విస్లావత్ హరీష్ ప్రాజెడెంట్ యూత్, బీ చెన్నయ్య,ఎన్ అజయ్,శ్రీకాంత్,విజయ్,రాహుల్ అనిల్ ఎండీ తాజ్,లోకేష్ నాయక్, తదితరులు,పాల్గొన్నారు.

# క్రాంతి నగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు...







మన సాక్షి గొంతుక/ బాచుపల్లి/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి 8వ రోజు కావడంతో గణేష్ ఉత్సవాల్లో సందర్భంగా క్రాంతి నగర్ కాలనీ మెంబర్ రవిశంకర్ ఆధ్వర్యంలో ప్రముఖ మెజీషియన్ మార్తా రవి (వరంగల్) మిమిక్రీ కళాకారుడు డోర్నకల్ సురేష్ ల బృందం ప్రత్యేక మిమిక్రీ,మ్యాజిక్, కార్యక్రమాలతో పిల్లలను పెద్దలను ఆహ్లాదపరిచారు అనంతరం మిమిక్రీ మ్యాజిక్ కళ బృందానికి కాలనీ కమిటీ మెంబర్లు శాలువా పుష్పగుచ్చంతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రాంతి నగర్ కాలనీ కమిటీ మెంబర్లు కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాఠశాలకు స్ప్రే పంపు వితరణ

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:



మండలంలోని పెంబర్తి లో గల మహాత్మారావు జ్యోతిబా పూలే స్కూల్ యొక్క ఆవరణ చుట్టూ గడ్డి బాగా ఉండి పాములు మరియు మిగతా కీటకాలతో చదువుకునే పిల్లలకు హాని ఉందని తెలుసుకున్న వెంటనే స్ప్రే పంపు తో పాటు గడ్డి మందు ను బానోతు రామకోటి నాయక్ మరియు సతీష్ కుమార్ లు పాఠశాల కు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ విషయం పై కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఎంతో అవసరం అయిన పరికరాలు ఇచ్చిన వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాక్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:



మండలంలోని వెల్దండ గ్రామంలో రాక్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దాదాపు 9 సంవత్సరాల నుండి గ్రామంలో మట్టి గణపతిని ప్రతిష్టిస్తున్నారు.శనివారం రోజు విగ్రహ దాత ఐలేని లావణ్య-రామచంద్రరెడ్డి గణపతి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను కాకుండా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.యూత్ సభ్యులు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బొల్లం అవినాష్,కార్యదర్శి కల్యాణం రాజు,కోశాధికారి కల్యాణం మోహన్ భాషా,రాజ్ కుమార్,ఎన్. రాజు,పవన్,శివ,పూజారి ప్రణయ్ కుమార్,భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో వర్గ పోరాటాలను ఉధృతం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి నేటి వర్గ పోరాటాలకు నాంది అని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారుశనివారం నాడు చేవెళ్ల పట్టణంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 76వ వార్షికోత్సవ సభను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి కె రామస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేశారు దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు నాడు జరిగిన భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం గడీల పాలన నుండి నిజాం దేశముకుల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన పోరాటం నేటికీ ప్రపంచ పోరాటాలకు అది స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారునిజాము ముస్లిం కాబట్టి ఇది హిందువుల పోరాటం అని చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి వీలిన దినం జరపాలని డిమాండ్ చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన మండిపడ్డారువీలిన దినమని ఒక పార్టీ వి ద్రోహ దినమని మరో పార్టీ తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధంలేని నాయకులు పార్టీలు జెండాలు ఇప్పుడు గొంతేతి మాట్లాడే నాయకులు ఆనాడు జరిగిన పోరాటంలో ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారుఆ పోరాటంలో పాల్గొన్నది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించింది కమ్యూనిస్టులు కానీ ఆ పోరాటంలో పాల్గొనని జెండాలు పార్టీలు ప్రజల ముందుకు వచ్చే వక్రీకరించి మాట్లాడి తెలంగాణ సాయుధ పోరాటం గురించి తప్పు త్రోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారుతెలంగాణ సాయుధ రైతంగ పోరాట స్ఫూర్తితో రంగారెడ్డి జిల్లాలో భవిష్యత్తులో వర్గ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రబలింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్ శంకర్పల్లి మండల కార్యదర్శి ఎం సుధీర్ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ ఏఐటీయూసీ నాయకులు యాదగిరి జయమ్మ లలిత యాదమ్మ వెంకటమ్మ రమాదేవి రఘు నారాయణ మధు తదితరులు పాల్గొన్నారు